క్లుప్తంగా

నేడు శ్రీ కనకదుర్గ ఆలయ వార్షికోత్సవం

చిట్యాల: పట్టణంలోని శ్రీ కనకదుర్గ ఆలయ 21వ వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహించనున్నారు. ఆలయంలో సుప్రభాతం, క్షీరాభిషేకం, గణపతి పూజ, స్వస్తివాచనం, మంటపారాధన, దుర్గా హోమం, అమ్మవారికి ఒడి బియ్యం పోయడం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులుగౌడ్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

శాలిగౌరారం: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన శాలిగౌరారం మండలంలోని 365వ నంబర్ జాతీయ రహదారిపై పెర్కకొండారం క్రాస్‌రోడ్డు వద్ద సోమవారం సాయంత్రం జరిగింది. వివరాలు.. నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణవెల్లంల గ్రామానికి చెందిన నల్లగొండ రవి(38) శాలిగౌరారం మండలం మాధారంకలాన్ గ్రామంలో తన బంధువుల శుభకార్యానికి హాజరయ్యేందుకు బైక్‌పై వెళ్తున్నాడు. ఈ క్రమంలో నకిరేకల్ నుంచి 365వ నంబర్ జాతీయ రహదారిపై వెళ్తుండగా.. పెర్కకొండారం గ్రామ క్రాస్‌రోడ్డు వద్ద బైక్ అదుపుతప్పడంతో రవి రహదారిపై పడిపోయాడు. ఈ ప్రమాదంలో రవి తలకు తీవ్ర గాయాలు కావడంతో స్పృహ కోల్పోయాడు. అదే సమయంలో రహదారిపై వెళ్తున్న వాహనదారులతో పాటు స్థానికులు అక్కడకు చేరుకొని బాధితుడి సెల్‌ఫోన్‌లోని డయల్ నంబర్ల ద్వారా మాధారంకలాన్‌లోని బంధువుల ఇంటి వద్ద ఉన్న అతడి భార్యకు సమాచారం అందించారు. అనంతరం 108 వాహనంలో నకిరేకల్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

బాబుమోహన్‌ను కలిసిన కదిరె కిరణ్ కుమార్

నకిరేకల్: ప్రజాశాంతి పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సినీ నటుడు, మాజీ మంత్రి బాబుమోహన్‌ను సోమవారం ఆ పార్టీ కార్యాలయంలో నకిరేకల్ ప్రజాశాంతి పార్టీ ఇన్‌చార్జ్ కదిరె కిరణ్‌కుమార్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

నేడు సర్టిఫికెట్ల పంపిణీ

నాంపల్లి : మదర్ ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంటు సొసైటీ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళవారం సర్టిఫికెట్లు అందజేయనున్నారు. నాంపల్లిలోని నక్క సునంద ఫంక్షన్ హాల్‌లో స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేతులమీదుగా మహిళలకు సర్టిఫికెట్లు ఇవ్వనున్నట్లు సంస్థ చైర్మన్ బొజ్జ సంధ్యారెడ్డి తెలిపారు.

గ్రామీణ జీవన శైలిపై అవగాహన ఉండాలి

నల్లగొండ రూరల్ : ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు గ్రామీణ జీవన శైలిపై అవగాహన ఉండాలని ఎన్ఎస్ఎస్ పీఓ వీరస్వామి అన్నారు. సోమవారం నల్లగొండ మండలంలోని అన్నెపర్తిలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు నిర్వహించిన వేసవి కాల శిబిరంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమం, మొక్కలకు నీరు పోయడం, పరిశుభ్రత కార్యక్రమాలను వలంటీర్లు చేపట్టారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు, జీవన విధానంపై వివరాలను వలంటీర్లు సేకరించారు. గ్రామాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, జీవన విధానం పెంపుపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఎంజీయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రేమ్‌సాగర్, అధ్యాపకుడు సుధాకర్ పాల్గొన్నారు.

ఆనందోత్సాహాలతో హోలీ వేడుకలు

నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లోని గ్రామాల్లో హోలీ వేడుకలను ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. చిన్నాపెద్దా తేడా లేకుండా రంగులు పూసుకుని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్


జిల్లా పోలీస్ కార్యాలయంలో నృత్యాలు చేస్తున్న పోలీస్ సిబ్బంది


నకిరేకల్: నృత్యం చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి


నల్లగొండ పట్టణంలో..


బీజేపీ జిల్లా కార్యాలయంలో..


వేడుకల్లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ మొరిశెట్టి నాగేశ్వర్‌రావు


వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, తేలుకుంట్ల శ్రీనివాస్


వేడుకల్లో పాల్గొన్న అదనపు ఎస్పీ రాములునాయక్, తదితరులు


హైదరాబాద్ రోడ్డులో హోలీ రంగులు పూసుకుంటున్న ప్రజలు


పీఆర్‌టీయూ కార్యాలయం వద్ద..


మర్రిగూడలో హోలీ ఆడుతున్న చిన్నారులు


చండూరులో..


కేతేపల్లి: గుడివాడలో..


చిట్యాల: వెలిమినేడులో హోలీ వేడుకల్లో చిన్నారులు


వేడుకల్లో పాల్గొన్న డీఈఓ, ఉపాధ్యాయులు


వేడుకల్లో పాల్గొన్న ప్రధాన న్యాయమూర్తి నాగరాజు


శాలిగౌరారంలో ..




మానస విహార్‌లో హోలీ వేడుకల్లో పాల్గొన్న కాలనీ వాసులు


నల్లగొండ పట్టణంలోని రవీంద్రనగర్‌లో..


జిల్లా జైలు క్వార్టర్స్‌లో..


నల్లగొండ పట్టణంలో..


నార్కట్‌పల్లి : వేడుకల్లో పాల్గొన్న ప్రజలు


మునుగోడు: హోలీ సంబరాల్లో చిన్నారులు


కట్టంగూర్: హోలీ ఆడుతున్న మహిళలు, చిన్నారులు


బీట్ మార్కెట్ సమీపంలో..


నల్లగొండ పట్టణంలోని కంచర్ల టవర్స్ వద్ద..


నల్లగొండ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో..


శ్రీనగర్ కాలనీలో వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

శ్రీ నీలకంఠ రామస్వామి రథోత్సవం


రథోత్సవంలో పాల్గొన్న కమిటీ సభ్యులు

మర్రిగూడ: మండలంలోని శివన్నగూడలో శ్రీ నీలకంఠ రామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ రాపోలు యాదగిరి, చిట్యాల రంగారెడ్డి, దేవాదాయ అధికారి జల్లపల్లి జయరామయ్య, మాజీ సర్పంచ్‌లు చిట్యాల సబిత యాదగిరిరెడ్డి, చెరుకు లింగంగౌడ్, నాయకులు ముడిగ నర్సింహయాదవ్, మోర నర్సింహముదిరాజ్, ఊరె భూపతయ్య, నక్క యాదగిరి, పాపాచారి, చంద్రయ్య, వెంకటయ్య, నర్సింహ, భక్తులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు


పూజలో పాల్గొన్న భక్తులు

కట్టంగూర్ : శ్రీ శబరిమల అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలోని శ్రీసాయి మణికంఠ ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారి కొటారు సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో గణపతి హోమం, అభిషేకాలు, పుష్పాలంకరణతో పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ ఎంపీపీ దంపతులు జెల్లా ముత్తిలింగయ్యఅంజమ్మ, కోశాధికారి గుడిపాటి శివప్రసాద్, గురుస్వామి పూల స్వామి, కమిటీ సభ్యులు కడవేరు మల్లికార్జున్, పిల్లలమర్రి ఉపేందర్, చెరుకు కాశి, పోగుల నర్సింహ, గద్దపాటి దానయ్య, రాజశేఖర్, పొడిచేటి నాగేశ్వరి, మద్దెల పద్మ, ఇల్లెందుల సంధ్య జానకి పాల్గొన్నారు.

ధర్మ సమాజ్ పార్టీతోనే బహుజనుల రాజ్యాధికారం


కరపత్రాలను చూపిస్తున్న కార్యకర్తలు

చండూరు : రాష్ట్రంలో బహుజనుల రాజ్యాధికారం ధర్మ సమాజ్ పార్టీతోనే సాధ్యమవుతుందని పార్టీ జిల్లా కన్వీనర్ శ్రీను అన్నారు. సోమవారం చండూరులో ధర్మ సమాజ్ పార్టీ మండల కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీను ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు పార్టీని గ్రామ స్థాయి వరకు బలోపేతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల కో కన్వీనర్ శంకర్ మహారాజ్, శ్రీశైలం మహారాజ్, సుమన్ మహారాజ్, మధు మహారాజ్, వెంకట్ మహారాజ్, రాజ్‌కుమార్ మహారాజ్, సదానంద్ మహారాజ్ పాల్గొన్నారు.

కనులపండువగా కల్యాణ మహోత్సవం


అన్నెపర్తి వద్ద బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న భక్తులు


చెర్వుగట్టులో మాస కల్యాణం

నల్లగొండ రూరల్: అన్నెపర్తి బెటాలియన్ వద్ద శ్రీ భూనీల సమేత వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. బెటాలియన్ సిబ్బంది, సమీప గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం పచ్చని తోరణాలతో అలంకరించడంతో ఆధ్యాత్మికతభావన ఉట్టి పడింది. బెటాలియన్ కమాండెంట్ సత్య శ్రీనివాసరావు, పట్టు వస్త్రాలు అందజేసి మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ ఆంజనేయరెడ్డి, బాపూజీరావు, వీరయ్య, రామకృష్ణ, వెంకన్న, మారం జగన్‌మోహన్‌రెడ్డి, సైదులు పాల్గొన్నారు.

వైభవంగా మాస కల్యాణం

నార్కట్‌పల్లి : చెర్వుగట్టు గ్రామంలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం పౌర్ణమి సందర్భంగా మాస కల్యాణం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, సురేశ్‌శర్మ, శ్రీకాంత్‌శర్మ, సతీష్‌శర్మ, అర్చక బృందం వేద మంత్రాలతో మాస కల్యాణాన్ని నిర్వహించారు.

వారిజాల వేణుగోపాలస్వామి ఆలయంలో..

నార్కట్‌పల్లి మండలంలోని గోపలాయపల్లి గ్రామ సమీపాన గల శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయంలో మాస కల్యాణాన్ని ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, రాజేశ్వరిదేవి, సూదిరెడ్డి రవీందర్‌రెడ్డి, సప్పిడి వెంకట్‌రెడ్డి, భువనగిరి శ్రీనివాస్, చిట్టిప్రోలు శ్రీనివాస్, నిరంజన్, పున్న వెంకన్న, గోశిక నర్సింహ, తడక లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి రహిత పాలన బీజేపీతోనే సాధ్యం

శాలిగౌరారం: దేశంలో అవినీతి రహిత పాలన బీజేపీతోనే సాధ్యమని భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. నరేంద్రమోదీ నేతృత్వంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలపై శాలిగౌరారం బీజేపీ మండల కన్వీనర్ షేక్ సయ్యద్ ప్రచార కరపత్రాలను ముద్రించారు. ఈ కరపత్రాలను సోమవారం హైదరాబాద్‌లో బూర నర్సయ్యగౌడ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మూడోసారి బీజేపీ విజయం సాధించి నరేంద్రమోదీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్య, మండల అధ్యక్షుడు జమ్ము రమేశ్, షేక్ సయ్యద్, చాడ శ్యాంసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.


కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న బూర నర్సయ్యగౌడ్

ఘనంగా రాజగోపుర వార్షిక ఉత్సవాలు


పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న వీరేశ్‌రెడ్డి దంపతులు

శాలిగౌరారం: మండల కేంద్రంలోని ప్రాజెక్టు వద్ద ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం ముఖద్వార రాజగోపుర వార్షికోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో సుదర్శనహోమం, రాజగోపురానికి కుంబాభిషేకం చేశారు. అనంతరం ఆలయంలో శ్రీసీతారామచంద్రస్వామి ఉత్సవమూర్తుల శాంతి కల్యాణం జరిగింది. రామగిరి గ్రామానికి చెందిన విశాంత్ర వ్యాయామ ఉపాధ్యాయుడు చామల రాంరెడ్డి-సృజన దంపతుల కుమారుడు చామల వీరేశ్‌రెడ్డి-వాణి దంపతుల సహకారంతో గత సంవత్సరం ముఖద్వార రాజగోపురాన్ని నిర్మించి కలశ ప్రతిష్ఠాపన ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రథమ వార్షికోత్సవం జరిగింది. ఆలయ అనువంశిక ధర్మకర్తలు శేషబట్టర్ నర్సింహాచార్యులు, రత్నమాచార్యులు, జగన్మోహనాచార్యులు, శ్రీకాంతాచార్యుల నేతృత్వంలో వార్షికోత్సవ పూజా కార్యక్రమాలు కనులపండువగా జరిగాయి. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

లింక్‌రోడ్ల మరమ్మతులకు మోక్షమెప్పుడో !

- కేతేపల్లి మండలంలో కంకర తేలి గుంతలమయంగా మారిన రోడ్లు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- బీటీగా మార్చాలని వేడుకోలు


కేతేపల్లి-చెర్కుపల్లి గ్రామాల మధ్య లింక్ రోడ్డు (ఫైల్)


కంకర తేలి అధ్వానంగా ఉన్న కేతేపల్లి-కొండకిందిగూడెం లింక్‌రోడ్డు

కేతేపల్లి: మండలంలోని వివిధ గ్రామాల మధ్య ఉన్న లింక్‌రోడ్లు దారుణంగా తయారయ్యాయి. కనీసం మరమ్మతులు కూడా చేపట్టకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులు పొలాలకు వెళ్లడానికి, కూలీల కొరత ఏర్పడినపుడు మరో గ్రామం నుంచి కూలీలను తెచ్చుకోవడానికి, పండించిన ధాన్యాన్ని ఇంటికి తరలించడానికి లింక్ రోడ్లు ఉపయోగపడతాయి. అయితే ఇంతగా ఉపయోగం ఉన్న అనుబంధ రోడ్ల అభివృద్ధిపై పాలకులు దృష్టిసారించడం లేదు.

మండలవ్యాప్తంగా ఇలా..

కేతేపల్లి మండలంలో 16 గ్రామ పంచాయతీలు, మరో ఆరు వరకు ఆవాస గ్రామాలు ఉన్నాయి. వీటిలో దాదాపు సగం గ్రామాల ప్రజలు ఒక గ్రామం నుంచి మరో గ్రామం వెళ్లేందుకు, నాలుగైదు గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి చేరుకోవడానికి అనుబంధ రోడ్లను వినియోగిస్తున్నారు. చెర్కుపల్లి-కేతేపల్లి మధ్య దూరం కేవలం 4కి.మీ మాత్రమే. ఈ రెండు గ్రామాల వ్యవసాయ భూముల కలిసే ఉంటాయి. ఈ రహదారి వెంట ప్రతిరోజు రెండు గ్రామాల రైతులు, గీత కార్మికులు, ప్రజలు వెళ్తుంటారు. రహదారి సరిగా లేకపోవడంతో చెర్కుపల్లి ప్రజలు మండల కేంద్రానికి చేరుకోవాలంటే చుట్టూ తిరిగి తుంగతుర్తి, ఉప్పలపహాడ్, చీకటిగూడెం గ్రామాల మీదుగా ప్రయాణించాల్సి వస్తోంది. కొర్లపహాడ్‌లోని ఆదర్శ పాఠశాలకు కొత్తపేట గ్రామం నుంచి నిత్యం దాదాపు 50 మంది విద్యార్థులు సైకిళ్లపై వెళ్తుంటారు. రెండు గ్రామాల మధ్య మూడు కి.మీ మేర ఉన్న లింక్‌రోడ్డు మట్టి రోడ్డు కావడంతో వర్షాకాలంలో గుంతలు ఏర్పడి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొండకిందిగూడెం-కేతేపల్లి మధ్య దూరం 6కి.మీ, తుంగతుర్తి-కేతేపల్లి మధ్య దూరం 5కి.మీ, గుడివాడ నుంచి మూసీ కుడి ప్రధాన కాల్వ వరకు 2 కి.మీ. మాత్రమే ఉంటుంది. కానీ ఈ అనుబంధ రహదారులు అభివృద్ధికి నోచుకోకపోవడంతో గ్రామస్తులు వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి చేరుకోవడానికి 10 కి.మీ నుంచి 15 కి.మీ అదనంగా ప్రయాణించాల్సి వస్తోంది. ఈ రహదారులను అభివృద్ధి చేసినట్లయితే ప్రయాణికులకు సమయం కలిసి రావడంతోపాటు రవాణా చార్జీల భారం తగ్గుతుంది. అధికార యంత్రాంగం ఇకనైనా స్పందించి అనుబంధ రోడ్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

నిధుల మట్టిపాలు

లింక్‌రోడ్ల మరమ్మతులకు స్థానిక ప్రజాప్రతినిధులు అడపాదడపా నిధులు ఖర్చు చేస్తున్నా అవి మట్టిపాలవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. మెటల్ రోడ్లతోపాటు మట్టి రోడ్లపై తాత్కాలికంగా ట్రాక్టర్లతో మట్టిని పోసిస్తున్నారు. వర్షాకాలంలో ఆయా రోడ్లు బురదగా మారి ప్రజలకు మరింత ఇబ్బందులు తెచ్చిపెడుతున్నాయి.

బీటీ రోడ్డు నిర్మించాలి



గుడివాడ నుంచి మూసీ కాల్వ వరకు గల దారిలో గుంతలు ఏర్పడి నడవడానికి సైతం ఇబ్బందిగా మారింది. వర్షాకాలంలో గుంతల్లో నీరు నిలిచి రోడ్డంతా బురదమయంగా మారుతోంది. రాత్రివేళ వ్యవసాయ బావుల వద్దకు వెళ్లేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై ఉన్న గుంతలను పూర్చి బీటీ రోడ్డు నిర్మించాలి.

–ఏపూరి జగన్నాథం, గుడివాడ

నామమాత్రంగా మరమ్మతులు చేస్తున్నారు



గ్రామాలను కలిపే లింక్ రోడ్లకు నామమాత్రంగా మరమ్మతులు చేస్తున్నారే తప్ప తారు రోడ్డు వేయడం లేదు. దశాబ్దాల క్రితం వేసి మెటల్ రోడ్లన్నీ ప్రస్తుతం కంకర తేలి గుంతలు పడ్డాయి. లింక్‌రోడ్ల అభివృద్ధిపై పాలకులు హామీలు ఇస్తున్నారు తప్ప ఆచరణలో మాత్రం పట్టించుకోవడం లేదు.

–ఆదిమళ్ల సుధీర్, కొండకిందిగూడెం